సోమవారం 7, అక్టోబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



శ్రీవారి వాహన వైభోగం



## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

రెండు రోజుల పర్యటన - ప్రధాని, కేంద్ర మంత్రులతో భేటీ



### ప్రభుత్వం అండగా ఉంటుంది

హత్యకు గురైన బాలిక కుటుంబానికి సీఎం చంద్రబాబు భరోసా 2

## పుంగనూరు చిన్నారి హత్య కేసులో దోషుల్ని వదిలే ప్రసక్తే లేదు

- హోం మంత్రి అనిత స్పష్టీకరణ
- ఇప్పటికే బాలిక హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్
- అదృశ్యమైన చిన్నారి శవమై దొరకడం అత్యంత బాధాకరం
- చిన్నారి హత్యతో వైసీపీ రాజకీయం దుర్మార్గం
- గత ఐదేళ్లలో హత్యలు, అత్యాచారాలపై జగన్ నోరు మెదిపారా?

2



## వరద సాయం ఖర్చుపై అసత్య ప్రచారం



- అగ్గిపెట్టెలకు, కొవ్వొత్తులకు రూ.23 కోట్లు.. అంటూ బురద జల్లుతున్నారు
- ఆ నిధులు ఖర్చు పెట్టింది మొబైల్ జనరేటర్లకు
- కావాలనే సామాజిక మాధ్యమాల్లో కొందరి దుష్ప్రచారం
- ఇలాంటి ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా స్పష్టీకరణ

4

### చిన్నారి హంతకులను కఠినంగా శిక్షిస్తాం

- మంత్రి మండిపల్లి 2

### బాలిక హత్యకు నగదు లావాదేవీలే కారణం

- ముగ్గురు అరెస్ట్

### శ్రీవారి గరుడసేవకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- టీటీడీ ఈవో, ఎస్పీ వెల్లడి 4

### 22, 23 తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్




- లోగో విడుదల చేసిన అధికారులు
- మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో రెండు రోజుల పాటు సదస్సు
- డ్రోన్ సాంకేతిక రంగంలో నిష్ణాతులకు ఆహ్వానం
- ఔత్సాహికుల కోసం డ్రోన్ హ్యాక్‌థాన్ నిర్వహణ

3లో



### లలితా త్రిపురసుందరి అలంకారంలో దుర్గమ్మ

ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గాదేవి దసరా మహోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం వైభవంగా నిర్వహిస్తోంది. నాలుగో రోజు ఆదివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపురసుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. క్యూలైన్లలో పసిబిడ్డలతో వచ్చే భక్తులకు వేడివేడి పాలు సరఫరా చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో భక్తుల కోసం మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి బాటిల్స్ అందించారు. క్యూలైన్లో అవసరమైన చోట ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. వికలాంగులు, వృద్ధులకు దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## నెల్లూరు స్మార్ట్‌సిటీ దిశగా వ్యూహాత్మక అడుగులు

3లో



- డివిజన్ అధ్యక్షులతో మంత్రి నారాయణ సమీక్ష
- అందరి సమన్వయంతో ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని సూచన
- పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేసిన మంత్రి



- మంత్రి కొల్లు రవీంద్ర

4

చైతన్యరథం

# ప్రభుత్వం అండగా ఉంటుంది

- హత్యకు గురైన బాలిక కుటుంబానికి సీఎం చంద్రబాబు భరోసా




అమరావతి (చైతన్యరథం): చిత్తూరు జిల్లా పుంగనూరులో హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని సీఎం చంద్రబాబు పరామర్శించారు. చిన్నారి తండ్రితో ఫోన్‌లో మాట్లాడి ముఖ్యమంత్రి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. కాగా సంఘటన వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి చిన్నారి తండ్రి వివరించారు. చిన్నారి అదృశ్యమైనప్పటినుంచీ పోలీసులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు.. తమకు అండగా ఉండి పాప ఆచూకీ కోసం ప్రయత్నించారని చెప్పారు. ప్రభుత్వం మీద తమకు నమ్మకం కలదని, తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రికి చిన్నారి తండ్రి విన్నవించారు. హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని ఆదివారం హోం మంత్రి అనిత, మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్ కలిసి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో ఫోన్‌లో మాట్లాడించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పించారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చివరి ఎకరాకు సాగునీరు

- మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి చైతన్యరథం: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చివరి ఎకరాకు సాగునీరు అందిచడమే లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. నియోజకవర్గంలో 35 కి.మీ. మేర ప్రవహిస్తూ లక్షా 80 వేల ఎకరాలకు నీళ్లు అందించే అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18/0 ను రైతులు,ఎన్నెస్పీ అధికారులతో కలిసి ఆదివారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తక్షణమే నీరు వృథాగా పోకుండా కాలువలో పేరుకు పోయిన చిల్లచెట్లు, సిల్ట్ పూడికను తీయించాలన్నారు. అలాగే కాలువ అంతటా తిరిగి షట్టర్లకు రిపేర్లు చేయించాలని, షట్టర్లు లేని చోట కొత్తగా షట్టర్లు ఏర్పాటు చేయించాలని అన్నారు. కాలువ పరివాహక ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని ఎన్నెస్పీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### పుంగనూరు చిన్నారి హత్య కేసులో

# దోషుల్ని వదిలే ప్రసక్తే లేదు

- హోం మంత్రి అనిత స్పష్టీకరణ
- ఇప్పటికే బాలిక హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్
- అదృశ్యమైన చిన్నారి శవమై దొరకడం అత్యంత బాధాకరం
- చిన్నారి హత్యతో వైసీపీ రాజకీయం దుర్మార్గం
- గత ఐదేళ్లలో హత్యలు, అత్యాచారాలపై జగన్ నోరు మెదిపారా?





పుంగనూరు (చైతన్యరథం): చిత్తూరు జిల్లా పుంగనూరులో అదృశ్యమై, అనంతరం హత్యకు గురైన చిన్నారి కేసులో దోషుల్ని వదిలే ప్రసక్తే లేదని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. బాలిక హత్య కేసులో ఐదుగురు అనుమానితులను గుర్తించడమే కాకుండా ముగ్గురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు ఆమె వెల్లడించారు. పుంగనూరులో బాలిక కుటుంబాన్ని సహచర మంత్రులైన మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్‌లతో కలిసి ఆదివారం హోం మంత్రి అనిత పరామర్శించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. చిన్నారి ఆచూకీ కోసం పోలీసులు నిర్విరామంగా శ్రమించిన తీరును హోం మంత్రి అనిత ప్రశంసించారు. అయినా బాలికను ప్రాణాలతో కాపాడ లేకపోవడం తనను కలచివేసిందన్నారు.

**చావులతో రాజకీయాలా?**

బాధ, భావోద్వేగాలను పట్టించుకోకుండా చావులను సైతం రాజకీయాల కోసం వాడుకునే ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని హోం మంత్రి అనిత విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో జరిగిన అత్యాచారాలు, హత్యలపై వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఏనాడైనా స్పందించారా అని ప్రశ్నించారు. జగన్ పాలనలో ఎన్నో ఘోరమైన నేరాలు జరిగినా ఏ రోజూ తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల సంఘటనలు జరిగినా నిందితులపై చర్యలు తీసుకున్న సందర్భాలు శూన్యమంటూ మండిపడ్డారు.

పుంగనూరులో చిన్నారి అదృశ్యమైందన్న సమాచారం రాగానే బాలిక ఆచూకి కోసం 12 తనిఖీ బృందాలు, క్లూస్ టీంలు, డాగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశామని హోం మంత్రి పేర్కొన్నారు. పోలీసులు శక్తివంచన లేకుండా శ్రమించినా చిన్నారి శవమై దొరకడం అత్యంత బాధాకరమన్నారు. బాలిక మృతి చెందిన గంటల వ్యవధిలోనే ముగ్గురు నిందితులను పట్టుకోవడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

**రాజకీయం చేస్తే ఊరుకోం**

వైఎస్సార్సీపీ నేతలు అనవసరంగా విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదని హోంమంత్రి అనిత హితవు పలికారు. జగన్ మోహన్ రెడ్డి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వెళితే ఫరవాలేదు.. రాజకీయం చేయాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. తమ కూతుర్ని హతమార్చిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్నారి తండ్రి కోరారని.. ఈ విషయంలో దోషులెవరినీ వదలబోమని, కచ్చితంగా కఠిన శిక్షపడేలా చూస్తామని హోం మంత్రి అనిత తెలిపారు. బయట ప్రచారం జరుగుతున్నట్లుగా చిన్నారిపై అత్యాచారం జరగలేదని హోం మంత్రి స్పష్టం చేశారు. పోస్టుమార్టం రిపోర్టులో ఈ విషయం వెల్లడైనా కొంత మంది కావాలనే విష ప్రచారం చేసి తల్లిదండ్రులను మరింత క్షోభ పెడుతున్నారన్నారు.

100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రత్యేకంగా నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి వెల్లడించారు. విధివిధానాలు రూపొందించడమే కాకుండా గంజాయిపై సత్వర చర్యలకు మార్గనిర్దేశం చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలన విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

## బాలిక హత్య కేసులో ముగ్గురు అరెస్ట్

పుంగనూరు (చైతన్యరథం): చిత్తూరు జిల్లా పుంగనూరులో సంచలనం సృష్టించిన ఏడేళ్ల బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. బాలిక తండ్రి మిస్సింగ్ కేసు పెట్టిన మూడు రోజుల్లోనే నిందితులను అరెస్ట్ చేశారు. నగదు లావాదేవీలే బాలిక హత్యకు కారణమని పోలీసులు తేల్చారు.

పుంగనూరులో సెప్టెంబర్ 29న ట్యూషన్‌కు వెళ్లి ఇంటికి వచ్చిన అస్పియా(7) ఆ తర్వాత అదృశ్యమైంది. కుటుంబసభ్యులు ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. మూడ్రోజుల తర్వాత పుంగనూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో డెడ్ బాడీ లభించడంతో హత్య కేసు సంచలనంగా మారింది.

రూ.3 లక్షల అప్పు ఈ హత్యకు కారణమని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు వెల్లడించారు. ఈ కేసులో రేష్మ అనే మహిళ, ఆమె తల్లి హసీనా, మైనర్ బాలుడు అఖీల్ ను అరెస్ట్ చేసినట్టు తెలిపారు.

చిన్నారి బాలిక తండ్రి అజ్మతుల్లా.. రేష్మ అనే మహిళకు రూ.3 లక్షలు అప్పు ఇచ్చాడు. కొన్నాళ్ల తర్వాత అప్పు తీర్చాలని రేష్మపై ఒత్తిడి తెచ్చాడు. ఆమె ఎంతకీ అప్పు చెల్లించకపోవడంతో కోర్టుకు లాగుతానని హెచ్చరించాడు. దాంతో రేష్మ ఆ వ్యక్తిపై కక్ష పెంచుకుంది. అతడి కుమార్తెను ఇంటికి పిలిచి భోజనం పెట్టి, కొందరి సహకారంతో ఊపిరి ఆడకుండా చేసి చంపేసింది. అనంతరం మృతదేహాన్ని బైక్ పై తీసుకెళ్లి, సమ్మర్ స్టోరేజి ట్యాంకులో పడేశారు. చిన్నారి మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవని... ఆమెను ముక్కు నోరు మూసి హత్య చేశారని పోలీసులు వివరించారు. కొన్ని మీడియాల్లో ప్రచారం జరుగుతున్నట్లుగా చిన్నారిపై అత్యాచారం జరగలేదని ఎస్పీ మణికంఠ తేల్చి చెప్పారు. ఆ విషయం పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైందని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ సుమీత్ స్పందిస్తూ...కొన్ని చానళ్లు బాలిక మృతిపై అసత్య ప్రచారం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు, హోంమంత్రి అనిత స్పందిస్తూ... చిన్నారి బాలికపై అత్యాచారం జరగలేదని స్పష్టం చేశారు.

## చిన్నారి హంతకులను కఠినంగా శిక్షిస్తాం

- మంత్రి మండిపల్లి



పుంగనూరు (చైతన్యరథం): చిత్తూరు జిల్లా పుంగనూరులో చిన్నారి హత్య అత్యంత బాధాకరమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలిక కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పిన అనంతరం మంత్రి మండిపల్లి మాట్లాడుతూ ముక్కు పచ్చలారని చిన్నారిని దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిబిడ్డ మృతికి చింతిస్తున్నామన్నారు. చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చామన్నారు. చిన్నారి మృతిని రాజకీయ కోణంలో చూడొద్దని.. చిన్నారి పేరును పదేపదే జగన్‌రెడ్డి సొంత మీడియా ఛానల్లో ప్రస్తావిస్తూ, అత్యాచారం జరిగినట్లు అవాస్తవాలు ప్రచారం చేయడం బాధాకరమన్నారు.

**చిన్నారి హత్య హేయం: మంత్రి ఫరూక్**

లోకం తెలియని పసిబాలికను హత్య చేయటం అత్యంత కిరాతకమని మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, మాజీ మేయర్ కఠారి హేమలత, పుంగనూరు టీడీపీ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు ఇంతియాజ్ అహ్మద్, చిన్నబాబు, జై చంద్రారెడ్డి జగన్మోహన్ రాజు, అధికారులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

- బ్యాంకు ఖాతాల్లో పొరపాట్లతో మిగిలినవారికి అందని వైనం
- సరిచేసి నేడు ఖాతాల్లో వరద సాయం జమ

అమరావతి (చైతన్యరథం): వరద బాధితుల్లో ఇప్పటి వరకు 98 శాతం మందికి బ్యాంకు ఖాతాల్లో పరిహారం జమ చేశారు. వరద బాధితులకు కేటాయించిన రూ.602 కోట్ల పరిహారంలో రూ.18.7 కోట్లు మాత్రమే మిగిలింది. సాంకేతిక కారణాలతో వరద సాయం అందని 2 శాతం మంది ప్రజల ఖాతాల్లో సోమవారం నగదు జమచేయనున్నారు. ఆధార్ అనుసంధానం సహా పలు కారణాలతో ఇప్పటికీ పరిహారం పొందని ఒక్కో కుటుంబానికి నగదు బదిలీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం కలెక్టర్లకు అప్పగించింది. ఎన్టీఆర్, అల్లూరి, సహా ఇతర జిల్లాల్లో బాధిత ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం ద్వారా అకౌంట్లతో డబ్బులు జమ చేయనుంది. ఇటీవల విజయవాడ వరదల్లో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుల్లో 21,768 మంది బాధితులు తమ బ్యాంకు ఖాతాలను తప్పుగా నమోదు చేసినట్లు అధికారులు గుర్తించారు. వాటిని మళ్లీ క్షేత్రస్థాయిలో బాధితులతో తనిఖీ చేసి సరిచేశారు. ఈ బాధితులందరికీ సోమవారం సాయంత్రానికి వారందరి ఖాతాల్లోకి వరద సాయం జమ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వరదల్లో నష్టపోయిన బాధిత ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తప్పనిసరిగా సాయం అందించాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారని, ఆ ప్రకారం ప్రతి ఒక్కరికీ సాయం అందుతుందని చెప్పారు. బాధితులెవ్వరూ ఆందోళన చెందాల్సిన పని లేదని వెల్లడించారు.



## - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఆర్‌డబ్ల్యుఎస్ ల్యాబ్ ఉద్యోగుల వినతి

అమరావతి(చైతన్యరథం): ఉద్యోగ భద్రత కల్పించాలంటూ ఆర్‌డబ్ల్యుఎస్ ల్యాబ్ ఉద్యోగులు ఆదివారం ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పని చేస్తున్న ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబరేటరీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రిని కలిసి రాజకీయ ఒత్తిళ్లతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని వాపోయారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి, తమ కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. సమస్య పరిష్కరిస్తామని, పెండింగ్ జీతాలు విడుదల చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.

ఉద్యోగం తిరిగి ఇప్పించి ఆదుకోవాలంటూ జి.సుజన కుమారి అనే దివ్యాంగురాలు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి విజ్ఞప్తి చేసింది. కడప జిల్లా కమలాపురం ల్యాబ్ లో గత పదేళ్లుగా హెల్పర్ గా పని చేస్తున్న తనను మూడు నెలల క్రితం విధులు నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టుకతో ఒక కిడ్నీ లేదని, బరువులను ఎత్తే పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకు తిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సుజన కుమారి వేడుకున్నారు. వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ అధికారులతో ఈ విషయమై మాట్లాడతానని భరోసా



ఇద్దారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## - మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): సముద్రంలో వేట సాగించే మత్స్యకారుల భద్రతకు ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు కలిగిన 50 మంది మత్స్యకారులకు ఆదివారం సాయంత్రం మచిలీపట్నంలోని తన నివాసం వద్ద ట్రాన్స్‌ఫాండర్లను మంత్రి పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సముద్రంలో వేట సాగించే మత్స్యకారుల భద్రత కోసం కమ్యూనికేషన్ వ్యవస్థ కలిగిన ట్రాన్స్‌ఫాండర్లను మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు కలిగిన యజమానులకు అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన అందరికీ ఈ పరికరాలను అందిస్తామన్నారు.

ఈ పరికరాన్ని బోట్లకు అమర్చడం ద్వారా అనుకోని పరిస్థితుల్లో బోటు ఆగిపోయినా, తప్పిపోయినా బోట్లను గుర్తించడానికి ఎంతో ఉపయోగపడుతుందని, బోటు యజమానులతో సమాచారం ఇచ్చిపుచ్చుకోవటానికి సహాయపడుతుందన్నారు. అంతేకాకుండా ఈ పరికరం సముద్రంలోని మత్స్య సంపద లభ్యతను గుర్తించేందుకు సైతం సహాయపడుతుందన్నారు.

మత్స్యకారుల ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని శాటిలైట్ విధానములో పనిచేసే దాదాపు రూ.37 వేల విలువైన ట్రాన్స్‌ఫాండర్‌ను ఉచితంగా అందిస్తోందన్నారు. ఇందులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. లబ్ధిదారులకు పూర్తి సబ్సిడీతో ఉచితంగా అందిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు వలలు, బోట్లు, తదితర ఎలాంటి సహాయం అందించలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి, అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. దేశానికి అత్యధిక విదేశీ మారకద్రవ్యం అందిస్తున్నది మత్స్యశాఖ ద్వారానే అని, దాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మత్స్యకారులు జీవనోపాధికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో కామన్ ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా త్వరలో మత్స్యకారులకు వేట నిషేధ భృతి అందిస్తామని, 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పింఛన్లు అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు కొక్కిలిగడ్డ నాగ రమేష్, మెకనైజ్డ్ బోట్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు మోకా రవి, మత్స్యశాఖ ఎఫ్‌డిఓ వి సత్యనారాయణ, బోటు యజమానులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదీ మంగళవారం రాత్రి జరిగే శ్రీవారి గరుడసేవకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈఓ జె శ్యామలరావు చెప్పారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడితో కలిసి ఈఓ శ్యామలరావు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ గరుడసేవకు



తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గరుడ సేవకు మూడున్నర లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.

గరుడ సేవకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ సుబ్బారాయుడు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 7వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 9 తేదీ ఉదయం 6 గంటల వరకు ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలు, టాక్సీ వాహనాలకు అనుమతి లేదన్నారు. తిరుమలలో 8 వేల వాహనాలు పార్కింగ్ చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. సామాజిక మాధ్యమాల్లో తిరుమల గూర్చి తప్పుడు వార్తలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

అమరావతి (చైతన్యరథం): వరద సహాయక చర్యల్లో భాగంగా అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులకు రూ.23 కోట్లు ఖర్చు చేశారని సామాజిక మాధ్యమాల్లో కొందరు పనిగట్టుకుని చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఒక ప్రకటనలో ఈ ప్రచారాలను ఖండించారు. అవన్నీ ఫేక్ ప్రచారాలని కొంతమంది ప్రభుత్వంపై బురద చల్లడం కోసం, ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం ఇలాంటి అసత్య ప్రచారం చేస్తున్నారని వివరించారు. వరదల కారణంగా ముంపు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా లేక రాత్రిళ్లు ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారని, వారికి రాత్రిళ్లు ఇబ్బందులు తలెత్తకుండా మొబైల్ జనరేటర్లు తరలించి సహాయక చర్యలు చేపట్టామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు చేస్తున్నట్లుగా కేవలం కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు పంపిణీకి రూ.23 కోట్లు వెచ్చించామనడం పూర్తిగా నిరాధారం, అసత్య ప్రచారమన్నారు. ఈ ఖర్చు ప్రధానంగా మొబైల్ జనరేటర్ల కోసం వెచ్చించిందన్నారు. దీంతో పాటు వరద బాధితులకు అగ్గి పెట్టెలు, కొవ్వొత్తులు కూడా అదనంగా అందించామని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు పనిగట్టుకుని చేస్తున్న ఇలాంటి ప్రచారాలను విశ్వసించకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నం (చైతన్యరథం): ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం విశాఖపట్నంలో మంత్రి అచ్చెన్నాయుడుని కలిసిన ఎంపీ వినతిపత్రం అందజేశారు. ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తికి మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. ఆక్వా రైతుల సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆక్వాసాగు చేసే రైతులందరికీ విద్యుత్తును యూనిట్ రూ.1.50కి ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసి ఆక్వాకల్చర్ పరిశ్రమను ప్రోత్సహించి, తద్వారా ఉత్పత్తి స్థాయిలను పెంచడంతో దేశంలోనే ఆక్వా రంగంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని ఎంపీ మహేష్ కుమార్ గుర్తుచేశారు. కానీ దురదృష్టవశాత్తు తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆక్వా కల్చర్ జోన్‌లో ఉంటేనే విద్యుత్ రాయితీ ఇస్తామనే షరతుకు పెట్టి 10 ఎకరాల కంటే తక్కువసాగు కలిగి ఉన్న ఆక్వా రైతులకు మాత్రమే అమలు చేయడంతో ఆక్వా రైతులు నష్టపోయారన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆక్వా లబ్ధిదారులకు విద్యుత్ సబ్సిడీని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కొత్త విద్యుత్ లైన్లు వేయాలని, నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత నిబంధనలను సడలించాలని మంత్రి అచ్చెన్నాయుడుని కోరగా సానుకూలంగా స్పందించారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.



## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శ



ముత్తుకూరు, చైతన్యరథం: వైసీపీ ప్రభుత్వంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి దోచుకోవడం, దాచుకోవడం తప్ప సర్వేపల్లి నియోజవర్గానికి చేసింది శూన్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ముత్తుకూరులో ఎమ్మెల్యే సోమిరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. చేపల మార్కెట్, జెడ్పీ హైస్కూలు, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, బస్టాండ్ సెంటర్‌లో మార్కెట్, పెద్ద చెరువును పరిశీలించారు. శ్మశానంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూపించిన అనంతరం కాకాణి తప్పుడు ప్రచారాలను సోమిరెడ్డి ఎండగట్టారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో తోడేరు రెడ్డి పాలన ఎలా సాగిందో చూడటానికి వచ్చామన్నారు. మా హయాంలో మంజూరై నిర్మాణం పూర్తయిన చేపల మార్కెట్ ప్రారంభానికి నోచుకోలేదన్నారు. జెడ్పీ హైస్కూలు ప్రహరీ పడిపోయి భద్రత లేకుండా పోయిందన్నారు. వాచ్‌మన్ లేక రక్షణ కరువైందన్నారు. భవన నిర్మాణాలన్నీ అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఐదేళ్లలో దారుణంగా తయారైన శ్మశానానికి మట్టి తోలి బాగు చేస్తుంటే అమ్ముకుంటున్నామని కాకాణి కూస్తాదన్నారు. నిన్నటి వరకు వర్షం కురిస్తే శ్మశానంలో అడుగుపెట్టే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు ఒక్కసారి వచ్చి చూడమనండి..శ్మశానం ఎలా బాగుపడిందో కనిపిస్తుందన్నారు. ప్రజలు, రైతుల అవసరాల మేరకు అధికారుల పర్యవేక్షణలో మట్టి తోలుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అక్రమంగా ఒక్క ట్రక్కు మట్టి కూడా ఊరు దాటేందుకు లేదని పోలీస్, రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చామని చెప్పారు. ముత్తుకూరు హైస్కూలును అభివృద్ధి చేయడంతో పాటు వాచ్ మన్ నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు ముత్తుకూరులో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయబోతున్నట్లు సోమిరెడ్డి తెలిపారు.

## భవానీద్వీపంలో కార్యకలాపాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

### ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ ఆదేశం



విజయవాడ, చైతన్యరథం: ఇటీవల వరదలతో భవానీద్వీపం, బెరంపార్క్ హొటల్, బోటింగ్ యూనిట్లలో నిలిచిపోయిన కార్యకలాపాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నూకసాని బాలాజీ ఆదివారం విజయవాడ బెరంపార్క్ హొటల్, బోటింగ్ యూనిట్లను సందర్శించారు. ఇటీవలి వరదల వల్ల యూనిట్‌కి కలిగిన నష్టాన్ని, పునరుద్ధరణ కార్యక్రమాల పురోగతిని స్థానిక డివిజనల్ మేనేజర్ చైతన్య , సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిని సాధారణ కార్యకలాపాలు నిలిచిపోవడంతో ప్రతిరోజు లక్షల కొద్ది ఆదాయాన్ని కోల్పోతున్నందున తక్షణమే భవానిద్వీపం, బెరం పార్క్ బోటింగ్ యూనిట్ల రోజువారి కార్యకలాపాలు పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని, పునరుద్ధరణకు అవసరమైన సహాయం ప్రభుత్వం నుంచి అందేలా ప్రయత్నిస్తానని తెలిపారు. వచ్చేవారం విజయవాడ డివిజన్ పరిధిలోని భవానీద్వీపం, బోటింగ్ యూనిట్స్, అమరావతి, నాగార్జునసాగర్, ఎత్తిపోతల, సూర్యలంక బీచ్, రిసార్ట్స్ మొదలగు యూనిట్లను కూడా సందర్శిస్తానని వివరించారు. ఆయా యూనిట్లకు సంబంధించిన సమస్యలను, అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించి పర్యాటక శాఖ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని బాలాజీ తెలిపారు.

# పారదర్శకంగా ఇసుక పంపిణీ

### పార్వతీపురం మన్యం జిల్లాలో
### ప్రారంభమైన ఇసుక సరఫరా
### భామిని మండలం కాట్రగడ-బి గ్రామం
### స్టాక్ పాయింట్ గా ఇసుక సరఫరా
### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్,
### ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి వెల్లడి

పార్వతీపురం, చైతన్యరథం: అక్రమ రవాణాకు తావులేకుండా పారదర్శకంగా ఇసుక పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి తెలిపారు. జిల్లాలోని భామిని మండలం కాట్రగడ-బి గ్రామం స్టాక్ పాయింట్‌గా ఇసుక సరఫరా ప్రారంభమైందన్నారు. ఈ మేరకు ఆదివారం విలేకరుల సమావేశంలో కలెక్టర్, ఎస్పీ ఇసుక సరఫరాపై వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో భాగంగా భామిని మండలంలోని కాట్రగడ- బి గ్రామంలో గల వంశధార ప్రాజెక్టు వద్ద ఇసుక స్టాక్ యార్డు గత నెల 20న ప్రారంభమైనట్లు చెప్పారు. కాట్రగడ స్టాక్ యార్డ్‌లో ఇసుకను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, నిర్వహణ ఖర్చుల కింద మెట్రిక్ టన్ను ఇసుకకు రూ.182, పన్నులు, వసూళ్ల నిమిత్తం రూ. 88 కలసి రూ. 270 మెట్రిక్ టన్ను ఇసుకకు ఉత్పత్తి వ్యయం అవుతుందని తెలిపారు.

ఇసుక రీచ్ నుండి 1,05,000 మెట్రిక్ టన్నుల ఉచిత ఇసుక పంపిణీ లక్ష్యంగా నిర్ణయించుకుని ఇప్పటి వరకు 6,336 మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వినట్లు చెప్పారు. గత నెల 20 నుంచి 4,698 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉంచగా, అందులో 264 బుకింగులకు గాను, 185 బుకింగులకు సంబంధించి 3,252 మెట్రిక్ టన్నుల ఉచిత ఇసుకను ఇంతవరకు సరఫరా చేసినట్లు వివరించారు.

జిల్లాలో ఇసుక లభ్యతను పెంచుటకు, ఓపెన్ ఇసుక రీచ్‌లను ప్రారంభించడానికి మైనింగ్, ప్రణాళిక, పర్యావరణ అనుమతులు సాధ్యమైనంత తొందరగా పొందేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఇసుక రీచ్ నుంచి దూరం, వాహన సామర్థ్యం అనుసరించి ధరలు నిర్ణయించినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇసుక పాలసీకి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, బుకింగులకు సాధ్యమైనంత త్వరగా డెలివరీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా ఇసుక పంపిణీ జరగాలని, ఇసుక కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు చెప్పారు. ఆన్ లైన్ ద్వారా తొలుత బుకింగ్ చేసుకున్న వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి మైనింగ్, పోలీసు, రవాణా మరియు రెవిన్యూ శాఖల నుండి సిబ్బందిని టాస్క్‌ఫోర్స్ బృందంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణాకు పాల్పడుతున్న వాహనాలపై కేసులు బుక్ చేయడం, అమలులో ఉన్న ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి తగు జరిమానా విధించనున్నట్లు కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు భామిని మండలం నేరడి గ్రామంలో వెయ్యి మెట్రిక్ టన్నుల అక్రమ ఇసుకను జప్తు చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ తవ్వకాలకు, రవాణాకు పాల్పడుతున్న 12 లారీలు, 2 జె.సి.బి.లు, 2 ట్రాక్టర్లు సీజ్ చేసి వారి వద్ద నుంచి రూ.4 లక్షలు జరిమానా వసూలు చేసి పాలకొండ పోలీసు స్టేషన్‌లో 2 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వివరించారు.



# ప్రజలను ఆదుకోవడంలో చంద్రబాబు నాయుడే స్ఫూర్తి

### సీఎం పిలుపుతో వరద బాధితులను ఆదుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు
### పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ శ్రేణులకు కృతజ్ఞతలు
### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి

పుట్టపర్తి, చైతన్యరథం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుతో విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు ఎంతో ఉదారత చూపించారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి అన్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గ ప్రజలు అందించిన నగదుతో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా ఇచ్చిన మొత్తం 25లక్షల నగదు, రూ.43 లక్షల విలువ చేసే 71 టన్నుల ఆహార ధాన్యాలను విజయవాడ వరద బాధితుల సహాయార్థం 6 వాహనాలలో తరలించారు. విజయవాడకు బయలుదేరే ఈ 6 వాహనాలను ఆదివారం పుట్టపర్తి సత్యమ్మ గుడి వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , టీడీపీ నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విజయవాడలో తీవ్ర వరదలు వచ్చి ప్రజలకు ఆస్తి , ధనం ,ఇతర ప్రాణ నష్టం జరిగిందన్నారు. దీంతో ప్రజలు పడుతున్న కష్టాలను చూసి చలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పది రోజులపాటు వరద ప్రాంతాల్లో ప్రజల మధ్య తిరుగుతూ వారిని కంటికి రెప్పలా ఒక తండ్రిలా ప్రజలను కాపాడారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పిలుపుతో రాష్ట్రంలోని వేలాదిమంది మానవతావాదులు వరద బాధితుల సహాయార్థం తమ వంతుగా అందించి ప్రభుత్వానికి అండగా నిలిచారని వారందరికీ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజలకు అహర్నిశలు అండగా నిలిచిన ప్రభుత్వానికి, ప్రభుత్వ ఉద్యోగులకు, రాష్ట్ర మంత్రివర్గ సహచర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టీడీపీ నాయకులు బోయ రామాంజనేయులు, రత్నప్ప చౌదరి , శ్రీరామ్ రెడ్డి , సామకోటి ఆదినారాయణ, బేకరీ నాయుడు, గంగిరెడ్డి, శ్రీరాములు , బిజెపి నాయకులు జ్యోతి ప్రసాద్, లాయర్ హరి కృష్ణ, జనసేన, బిజెపి, టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, చైతన్యరథం: పెనుగంచిప్రోలు గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌లో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య చొరవతో విజయవాడ స్రవంతి హాస్పటల్ వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని విభాగాలకు సంబంధించిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



• డివిజన్ అధ్యక్షులతో మంత్రి నారాయణ సమీక్ష
• అందరి సమన్వయంతో ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని సూచన
• పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేసిన మంత్రి

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరును రాష్ట్రంలోనే ఓ మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు వ్యూహాత్మకంగా, అందరి సమన్వయంతో అడుగులు వేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం సిటీ నియోజకవర్గ పరిధిలోని డివిజన్ అధ్యక్షులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై డివిజన్ అధ్యక్షులకు మంత్రి నారాయణ పలు సూచనలు చేశారు. అందరి సమన్వయంతో ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఆయా డివిజన్ల పరిధిలో ఎక్కడ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని, అదేవిధంగా ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రధానంగా డివిజన్లలో పారిశుద్ధ్యపనులు, స్థానిక సమస్యలు, తదితర అంశాలపై దృష్టిసారించాలని సూచించారు. నెల్లూరును స్మార్ట్‌సిటీగా మార్చేందుకు అందరి సమన్వయం, సహకారం అవసరమన్నారు.

# ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహం ప్రభుత్వ లక్ష్యం









• ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టీకరణ
• మెగా ఫుడ్ బిజినెస్ ఎక్స్ పో-2024 సందర్శన

విజయవాడ (చైతన్యరథం): యువతకి ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంలో మరిన్ని ఫుడ్ బిజినెస్ ఎక్స్‌పో లు నిర్వహించాలి.. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను, ఎమ్ఎస్ఎమ్ఈ లను ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఆదివారం విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మెగా ఫుడ్ బిజినెస్ ఎక్స్ పో-2024 ఎంపీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేనికి ఎక్స్ పో నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఎంపీ ప్రారంభించారు. అలాగే ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన పలు ఫుడ్ బిజినెస్ స్టాల్స్ లోని ప్రొడక్ట్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి మెగా ఫుడ్ బిజినెస్ ఎక్స్ పో లు నిర్వహించాలని నిర్వాహకులు క్రియేటర్స్ ఈవెంట్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. దీని వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయన్నారు. ఇలాంటి ఎక్స్ పోల నిర్వహణ వల్ల కొత్త ఆవిష్కరణలు ప్రజలకు తెలియటానికి ఎంతగానో అవకాశం వుంటుందని, యువత ఫుడ్ బిజినెస్‌లోకి రావటానికి ఆసక్తి చూపిస్తారన్నారు. హెూటల్ నిర్వహణకు సంబంధించి మాత్రమే కాదు హెూమ్ మేడ్ కుకింగ్ కి కూడా కావాల్సిన లేటెస్ట్ టెక్నాలజీతో అందుబాటులోకి వచ్చిన కిచెన్ పరికారాలను పెద్ద, చిన్న వ్యాపారస్తులు వినియోగించుకుని అభివృద్ధి బాటలో పయనించాలని ఆకాంక్షించారు. వ్యాపారస్తులకి ఏ ఇబ్బంది వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రియేటర్స్ ఈవెంట్ ఆర్గనైజర్స్ యు రేణుకాదేవి, పీఎస్ శివకుమార్, ఏపీ హెూటల్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ ఆర్‌వీ స్వామి, ఏపి కేటరర్స్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ వరదరాజులు, ఏపీ ఫెడరేషన్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కరరావు, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గద్దం రవి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పీజీ వైద్యవిద్య రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తి

◆ లేటు ఫీజు అవసరం లేదని స్పష్టం చేసిన ఎన్టీఆర్ హెల్త్ వర్శిటీ
◆ వైద్య విద్యార్థుల ప్రయోజనం కోసమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టామన్న అధికారులు




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పీజీ వైద్య విద్యలో సీట్లు ఆశిస్తున్న వైద్య విద్యార్థుల రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తయింది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు గత నెల 27న రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలు కాగా, ఆదివారం మధ్యాహ్నం వరకు 8,645 మంది పీజీ వైద్య విద్యలో ప్రవేశం కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వైద్య విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు. ఈ ఏడాది జరిగిన పీజీ నీట్ పరీక్షలో దాదాపు 9 వేల మంది పీజీ వైద్య విద్య కోసం అర్హత సాధించినట్లు సమాచారం.

ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం గత నెల 27 నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభించి అప్లికేషన్లకు ఈ నెల 4 వరకు గడువు విధించింది. గత సంవత్సరాల అనుభవంతో వైద్య విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో ఈనెల 5,6, 7 తేదీల్లో లేటు ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. అయితే ఈ నెల 5,6 తేదీల్లో కేవలం 16 మంది విద్యార్థులు మాత్రమే లేటు ఫీజుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో లేటు ఫీజు రిజిస్ట్రేషన్‌కు బదులుగా 5,6,7 తేదీల్లో జరిగే రిజిస్ట్రేషన్‌ను కూడా సాధారణ రిజిస్ట్రేషన్‌గానే పరిగణిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వైద్య విశ్వవిద్యాలయం తెలిపింది. దీంతో సాధారణ రిజిస్ట్రేషన్‌ను మూడు రోజుల పాటు పొడిగించినట్లయ్యింది.

కాగా కొన్ని దిన పత్రికల్లో పీజీ అడ్మిషన్ల ప్రక్రియను తొందర పాటుగా చేపడుతున్నట్లు వచ్చిన వార్తలు సత్యదూరమని ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం అధికారులు స్పష్టం చేశారు. సకాలంలో మెరిట్ లిస్టు తయారుచేయడానికి మాత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టినట్లు వారు వివరించారు. కౌన్సిలింగ్ ప్రక్రియ మాత్రం ఆలిండియా కోటా సీట్లలో ప్రవేశం కోసం ఎన్ఎంసి ప్రకటించే షెడ్యూల్‌కు అనుగుణంగా మాత్రమే రాష్ట్రంలో కూడా కౌన్సిలింగ్ జరుగుతుందని వారు స్పష్టం చేశారు. గతంలో లాగానే రాష్ట్రంలో కౌన్సిలింగ్ ప్రారంభానికి ముందు సీట్ మ్యాట్రిక్స్‌ను ప్రకటించి వైద్య విద్యార్థుల నుండి ఆప్షన్లు కోరుతామని అధికారులు తెలిపారు.

ఆలిండియా కోటా సీట్లలో ప్రవేశానికి గత నెల 20న రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా, రాష్ట్రంలో 27న మొదలయిందని, గతంలో జరిగిన విధంగానే ఈ ఏడాది కూడా కౌన్సిలింగ్ జరుగుతుందని, ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావు లేదని వారు తెలిపారు. దాదాపు 9 వేల మంది అభ్యర్థుల దరఖాస్తులను వివిధ అంశాలకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యర్థుల అర్హతను నిర్ధారించి, మెరిట్ లిస్టును ప్రకటించడం సమయంతో కూడిన పని అని, ఈ సుదీర్ఘ ప్రక్రియ వల్ల పీజీ విద్యను ఆశించే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకూడదన్న ఉద్దేశంతో తగు చర్యల్ని చేపట్టినట్లు ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు.

తమిళనాడు, మహారాష్ట్ర , ఉత్తర ప్రదేశ్ హిమాచల్ ప్రదేశ్, జమ్మూ మరియు కాశ్మీర్, పుదుచ్చేరి వంటి పలు రాష్ట్రాల్లో ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసినట్లు అధికారులు వెల్లడించారు.

❑ లోగో విడుదల చేసిన అధికారులు
❑ మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో రెండు రోజుల పాటు సదస్సు
❑ డ్రోన్ సాంకేతిక రంగంలో నిష్ణాతులకు ఆహ్వానం
❑ ఔత్సాహికుల కోసం డ్రోన్ హ్యాకథాన్ నిర్వహణ



విజయవాడ (చైతన్యరథం): ఈ నెల 22, 23 తేదీల్లో 'అమరావతి డ్రోన్ సమ్మిట్ ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్లో రెండు రోజులపాటు జరిగే సమ్మిట్‌కు సీఎం చంద్రబాబు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి లోగో, వెబ్‌సైట్‌ను రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్ కుమార్, ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్ విజయవాడలో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ.. డ్రోన్ సాంకేతికత - వినియోగం, దానివల్ల ఎదురయ్యే సవాళ్ల వంటి అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఏ విభాగాల్లో డ్రోన్లు వాడి మెరుగైన సేవలు పొందవచ్చనే విషయాలపై అన్ని ప్రభుత్వ విభాగాల నుంచి ప్రతిపాదనలు తీసుకున్నామని, వీటి రూపకల్పనపై చర్చిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని డ్రోన్ తయారీ సంస్థలు, డ్రోన్ తయారీ నిపుణులు సమ్మిట్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. సమ్మిట్‌కు వచ్చే వారు 'అమరావతి డ్రోన్ సమ్మిట్ వెబ్‌సైట్‌లో ఈనెల 15 వరకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు. విజయవాడలో డ్రోన్ హ్యాకథాన్‌ను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 22న దేశంలో ఎక్కడా జరగని విధంగా 5 వేల డ్రోన్లతో విజయవాడ బరం పార్కులో డ్రోన్ షో నిర్వహిస్తామని తెలిపారు. భారీ డ్రోన్ షోను ప్రజలు ఉచితంగా వీక్షించవచ్చన్నారు. అత్యాధునిక సేవలందించే డ్రోన్లు తయారు చేసిన వారికి ప్రత్యేక నగదు ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పారు. ఎంపికైన డ్రోన్‌కు ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ. లక్ష అందిస్తామన్నారు. డ్రోన క్యాపిటల్‌గా ఏపీ మారాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని, దీన్ని నెరవేర్చడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రోన్ సమ్మిట్లో ప్రజలు, విద్యార్థులు, నిపుణులు, తయారీదారులు ఎవరైనా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనవచ్చన్నారు.

# డ్రగ్స్ ఫ్యాక్టరీపై అధికారుల దాడి

## రూ.1,800 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్



భోపాల్: డ్రగ్స్ తయారు చేస్తున్న ఫ్యాక్టరీపై నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ), యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) అధికారులు దాడి చేశారు. రూ.1,800 కోట్లకుపైగా విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అధికారులు అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. భోపాల్ సమీపంలోని ఫ్యాక్టరీలో మత్తు పదార్థాలు తయారుచేస్తున్నట్లు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్)తో కలిసి సంయుక్తంగా ఆ ఫ్యాక్టరీపై దాడి చేశారు. ఆ ఫ్యాక్టరీలో తయారుచేస్తున్న ఎండీ (మెఫెడ్రోన్) డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫ్యాక్టరీలో అక్రమంగా మత్తుపదార్థాలు ఉత్పత్తి చేస్తున్న ఇద్దరు నిందితులను అధికారులు అరెస్ట్ చేశారు.

కాగా, గుజరాత్ హోం శాఖ సహాయ మంత్రి హర్ష్ సంఘ్వీ ఈ విషయాన్ని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ రైడ్‌కు సంబంధించిన ఫొటోలను కూడా అందులో పోస్ట్ చేశారు. డ్రగ్స్‌పై పోరాటంలో భారీ విజయం సాధించిన గుజరాత్ ఏటీఎస్, ఢిల్లీ ఎన్సీబీని ఆయన అభినందించారు. మాదకద్రవ్యాలు, వాటి అక్రమ రవాణాను ఎదుర్కోవడంలో చట్ట సంస్థల అవిశ్రాంత ప్రయత్నాలకు ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. మన సమాజం ఆరోగ్యం, భద్రతను కాపాడటంలో వారి సహకార ప్రయత్నాలు చాలా కీలకమని కొనియాడారు.

### మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో



న్యూఢిల్లీ: కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో సోమవారం మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం జరగనుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హోంమంత్రులు, సీఎస్‌లు, డీజీపీలు హాజరుకానున్నారు. 2026 నాటికి మావోయిస్టుల సమస్య రూపుమాపడమే లక్ష్యంగా ఈ సమీక్ష సమావేశంలో చర్చలు జరగనున్నాయి.

త్వరలో మావోయిస్టు సమస్య నుంచి విముక్తి అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చత్తీస్‌గఢ్ అభయారణ్యంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణ, రాష్ట్రాల భాగస్వామ్యంపై చర్చించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి హోం మంత్రి వంగలపూడి అనిత, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు హాజరుకానున్నారు. ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ, ఒడిశా, పశ్చిమబెంగాల్, బీహార్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.



### ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: మహా నగరం నుంచి తరచూ గోవా సందర్శనకు వెళ్లే పర్యాటకుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే మరో కొత్త రైలును అందుబాటులోకి తెచ్చింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆదివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు రెగ్యులర్ సర్వీసులు సికింద్రాబాద్ నుంచి ఈనెల 9న, వాస్కోడగామా నుంచి ఈనెల 10న ప్రారంభమవుతాయి.

సికింద్రాబాద్-వాస్కోడగామా (17039) రైలు ప్రతి బుధ, శుక్రవారాల్లో.. వాస్కోడగామా-సికింద్రాబాద్ (17040) రైలు ప్రతి గురు, శనివారాల్లో బయల్దేరుతాయి. ప్రస్తుతం సికింద్రాబాద్-వాస్కోడగామా మధ్య రెగ్యులర్ సర్వీసు (17603) అందుబాటులో ఉంది. ఆది, మంగళ, బుధ, శుక్రవారాల్లో ఇది నడుస్తోంది. ప్రయాణికుల నుంచి తీవ్ర డిమాండ్ ఉండటంతో ఈ రైలు ఎప్పుడూ కిటకిటలాడుతుంటుంది.

హైదరాబాద్ నుంచి వాస్కోడగామాకు మరో రైలు (17021) ఉంది. కానీ ఈ రైలు వారంలో ఒక రోజు మాత్రమే నడుస్తుంది. ఈ రైలులో టికెట్లు దొరకడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో కొత్త రైలు పర్యాటకుల ప్రయాణ అవకాశాల్ని పెంచనుంది. అదనంగా సీట్లు అందుబాటులోకి రానున్నాయి.



### ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు సజీవ దహనం

ముంబై: నగరంలోని చెంబూరు, సిద్ధార్థ కాలనీలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ అపార్టుమెంట్‌లో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంలో మంటలు చెలరేగాయి. మంటలు మీటర్ బాక్స్‌కు అంటుకుని భవనం చుట్టుపక్కల వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు సజీవ దహనమయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చి సహాయక చర్యలు చేపట్టారు. మృతి చెందిన వారిలో ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు.

మృతులు మంజూ ప్రేమ్ గుప్తా, అనిత, ప్రేమ్, నరేంద్ర, నరేంద్ర పారిస్ గుప్తాగా గుర్తించారు. ఆదివారం తెల్లవారుజాము 5 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. జి+2 భవనంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ భవనం కింద కిరాణా దుకాణం ఉండగా, పై రెండు అంతస్తుల్లో నివాసాలు ఉన్నాయి. షార్ట్ సర్క్యూట్‌తో మొదట కిరాణా దుకాణంలో మంటలు చెలరేగి అనంతరం భవనమంతా వ్యాపించాయి.

# యుపీలో ఎట్టకేలకు ఆరో తోడేలు హతం

బహ్రెయిచ్: ఉత్తరప్రదేశ్‌లోని బహ్రెయిచ్ జిల్లాలో పలు గ్రామాల ప్రజలను వణికిస్తున్న ఆరో తోడేలును ఎట్టకేలకు గ్రామస్థులు మట్టుపెట్టారు. బహ్రెయిచ్ జిల్లాలోని తమాచ్‌పూర్ గ్రామంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. మేకను వేటాడేందుకు వచ్చిన తోడేలును గ్రామస్థులు కొట్టి చంపినట్లు అధికారులు తెలిపారు. తోడేలు హతం వార్త తెలియడంతో గత కొన్నాళ్లుగా భయంతో వణికిపోయిన పలు గ్రామాల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

'చాలా రోజులుగా మా డిపార్ట్ బృందాలు చివరి తోడేలును పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఓ గ్రామంలో జంతువు కళేబరం పడి ఉందనే సమాచారం అందడంతో మా టీమ్ అక్కడికి వెళ్లింది. ఘటనా స్థలంలో



మృతి చెందిన తోడేలు కనిపించింది. దాని శరీరంపై గాయాలున్నాయి. గ్రామస్థులే దాన్ని చంపి ఉంటారని మేం అనుమానిస్తున్నాం' అని అటవీశాఖ అధికారి వెల్లడించారు.

మహసి ప్రాంతంలో ఈ ఏడాది మార్చి నుంచి తోడేళ్లు వరుసగా మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు తొమ్మిది మంది మృతి చెందగా.. 40 మందికిపైగా గాయపడ్డారు. మొత్తం ఆరు తోడేళ్ల గుంపు సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. దాంతో 'ఆపరేషన్ భేడియా'ను ప్రారంభించారు. ఉచ్చులు, బోన్లు ఏర్పాటు చేయడంతోపాటు డ్రోన్ల సాయంతో నిఘా వేశారు. అవి ఎప్పటికప్పుడు స్థావరాలను మార్చుకుంటూ వచ్చాయి.

ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు జారీచేశారు. తోడేళ్లను పట్టుకోవడం అసాధ్యమైన తరుణంలో వాటిని కాల్చేయాలని ఆదేశించారు. కానీ అధికారులు త్వరలోనే నాలుగు తోడేళ్లను పట్టుకున్నారు. ఐదో తోడేలును గత నెల 10న పట్టుకున్నారు. చివరి తోడేలు కోసం గాలింపు కొనసాగుతున్నది. ఈ క్రమంలో ఆ తేడేలును గ్రామస్తులు కొట్టిచంపారు.

# క్రూరమృగాల దాడిలో ఇద్దరు చిన్నారుల మృతి

లక్నో: ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలను తాజాగా చిరుత దాడులు కలవరపెడుతున్నాయి. యూపీలోని లఖింపూర్ ఖేరీలో వన్యప్రాణుల దాడిలో ఇద్దరు చిన్నారులు మృతి చెందినట్లుగా పోలీసులు ఆదివారం వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. శనివారం సాయంత్రం గంగాబెహర్ గ్రామానికి చెందిన సాజేబ్ (12) శారదానగర్ అటవీ ప్రాంత సమీపంలో సైకిల్‌పై ఎరువుల బస్తాలను గ్రామానికి తీసుకువెళ్తున్నాడు. అదే సమయంలో అక్కడ మాటు వేసిన ఓ అడవి జంతువు బాలుడిపై దాడి చేసింది. అతడిని పొదల్లోకి ఈడ్చుకెళ్లింది. స్థానికులు, కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గాలింపు



చర్యలు చేపట్టారు. శనివారం అర్ధరాత్రి గ్రామానికి 500 మీటర్ల దూరంలోని చెరకుతోటలో బాలుడి మృతదేహాన్ని గుర్తించినట్లు వారు చెప్పారు. బాలుడిపై చిరుత పులి దాడి చేసి ఉంటుందని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సంజయ్ బిస్వాల్ అనుమానం వ్యక్తం చేశారు. దానిని గుర్తించేందుకు అటవీశాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నామని వెల్లడించారు.

కాగా మరో ఘటనలో ఇదే జిల్లాలోని కురైహా గ్రామంలోని ఓ ఇంట్లోకి చిరుత పులి చొరబడి రిజా బానో(3) అనే చిన్నారిని ఎత్తుకెళ్లినట్లు స్థానికులు పేర్కొన్నారు. బాలిక మృతదేహం ఘఘ్రా నదిలో లభ్యమైనట్లుగా పోలీసులు చెప్పారు. ఈ గ్రామం దుధ్వా టైగర్ రిజర్వ్ బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఇంతకు ముందు ఎప్పుడూ ఈ ప్రాంతంలో క్రూర జంతువుల సంచారం ఉన్నట్లు సమాచారం రాలేదన్నారు.

### మెరీనా బీచ్ ఎయిర్ షోలో విషాదం

# తొక్కిసలాటలో ముగ్గురి దుర్మరణం

చెన్నై: తమిళనాడులోని చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆదివారం మొదలైన మెగా 'ఎయిర్ షో'కు జనం పోటెత్తడంతో తొక్కిసలాట జరిగి ముగ్గురు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. తిరుగు ప్రయాణంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ, ఉక్కపోతతో సుమారు 230 మంది స్పృహ తప్పిపోయినట్లు తెలుస్తోంది. వీరిలో 93 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో సమీప ఆసుపత్రులకు తరలించారు. కాగా, ఎయిర్‌షోకి లక్షలాదిగా తరలిరావడంతో మెరీనా బీచ్ సమీపంలోని లైట్ హౌస్ మెట్రో స్టేషన్, వేళచ్చేరి ఎంఆర్‌టీఎస్ రైల్వేస్టేషన్‌లు కిక్కిరిసిపోయాయి. అన్నా స్క్వేర్ బస్‌స్టాప్‌కు సందర్శకులు పోటెత్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకే ఎయిర్ షో ముగిసినప్పటికీ ట్రాఫిక్ పునరుద్ధరించడానికి మూడు గంటలు పట్టినట్టు చెబుతున్నారు. సందర్శకులు తిరిగి వెళ్లే క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకోవడంతో క్షతగాత్రులను తరలించే అంబులెన్స్‌లకు కూడా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.



అంతకుముందు నగరంలోని మెరీనా బీచ్‌లో ఆదివారం భారత వైమానిక దళం మెగా ఎయిర్ షోను ప్రారంభించింది. అక్టోబర్ 8న ఇక్కడ జరగనున్న 92వ వైమానిక దళ దినోత్సవ ఏర్పాట్లలో భాగంగా ఈ షోను నిర్వహిస్తున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. వైమానిక ప్రదర్శనలో రఫేల్, సు-30, మిగ్, జాగ్వార్, తేజస్ మొదలైన 72 రకాల విమానాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

చైతన్యరథం

# శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌ను ఆధునీకరిస్తాం

### రాష్ట్ర వ్యాప్తంగా మరో 2 వేల కొత్త బస్సులు తీసుకొస్తాం
### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు
### ఐదు కొత్త బస్సులను ప్రారంభించిన
### మంత్రి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, చైతన్యరథం: శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌ను పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. నగరంలోని శ్రీకాకుళం వన్ డిపో పరిధిలో ఆదివారం ఐదు కొత్త బస్సులను మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయన్నారు. ఢిల్లీ నుంచి తిరుపతికి ఉన్న ఫ్లైట్ కనెక్టవిటీని నిలిపేశారని, తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే తిరిగి దానిని పునరుద్ధరించానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఆరు కొత్త ఫ్లైట్ కనెక్టివిటీ పెంచామని, ప్రయాణీకులకు రవాణా సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సౌకర్యార్థం మరో 1500 నుంచి 2000 బస్సులను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. సోలార్, ఎలక్ట్రిక్ బస్సులను కూడా నడిపించేందుకు చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. దీని ద్వారా కాలుష్యాన్ని నివారించేందుకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు సంబంధించి ఎమ్మెల్యే గొండు శంకర్ సమస్యలను పరిశీలించారని తెలిపారు. వర్షం కురిసిన సమయంలో నీరంతా కాంప్లెక్స్ ఆవరణలోనే నిలిచిపోతోందని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని హామీనిచ్చారు. గతంలో శ్రీకాకుళం కాంప్లెక్స్‌లో అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.45 లక్షలు అందజేశానని గుర్తు చేశారు.

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ఐదేళ్లుగా జిల్లా ప్రజలకు అవకాశం లేకుండా పోయిన శ్రీకాకుళం టు విజయవాడ ఇంద్ర బస్సును మరలా పునరుద్ధరించామని తెలిపారు. వైసీపీ పాలనలో ఒక్క బస్సు కూడా మరమ్మతు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా 1437 కొత్త బస్సులను అందుబాటులోకి తెచ్చామన్నారు. శ్రీకాకుళం 1, 2 డిపోల పరిధిలో 11 బస్సులను కొత్తగా రన్నింగ్‌లోకి తెచ్చామని త్వరలో మరో 30 బస్సులు రావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా 1 డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కులను పరిశుభ్రంగా ఉంచుకుందాం

### ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పిలుపు
### 63వ డివిజన్‌లో పార్కు ప్రారంభోత్సవం



విజయవాడ, చైతన్యరథం: నగరంలోని పార్కులను పరిశుభ్రంగా ఉంచుకుందామని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 63వ డివిజన్ ఉడా కాలనీ ఇడబ్ల్యుఎస్ పార్క్‌కు వట్టే రాజ్‌కుమార్ పార్క్‌గా ఎమ్మెల్యే బొండా నామకరణం చేసి ప్రారంభించారు. వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ, పార్క్ అంటే మన నగర జీవితంలో ఒక ఆశ్రయం, ఇది పచ్చదనం, ప్రశాంతత, వినోదానికి ఒక ప్రత్యేకమైన స్థలమన్నారు. పార్క్‌లు మనకు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడానికి, వ్యాయామం చేయడానికి, ఆడుకోవడానికి, ప్రకృతిని ఆస్వాదించడానికి అనువైన ప్రదేశాలని అన్నారు. పార్కులు మన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్నారు. వ్యాయామం చేయడం, ప్రకృతిని ఆస్వాదించడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఎన్నో చోట్ల మొక్కలు నాటి కాలుష్యాన్ని దూరం చేయడానికి నిరంతరం పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి ముందు, రోడ్ల పక్కన మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా బొండా ఉమా కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీత సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు లబ్బ వైకుంఠం, లబ్బ దుర్గా, బత్తుల కొండ, కోలా శ్రీను, వట్టే వేంకటేశ్వర రావు, పైడి శ్రీను, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం, చైతన్యరథం: మన గ్రామం - మన సుభాష్ అనే కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి కృషి చేస్తానని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం రూరల్ మండలం ద్రాక్షారామం గ్రామంలో ఆదివారం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువయ్యేలా స్థానిక నాయకులు పని చేయడం, గ్రామస్థాయి సమస్యలను గుర్తించడం, పరిష్కారం చూపడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, గ్రామ పెద్దలు , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే
### కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టీకరణ
### టీడీపీలో భారీగా చేరికలు



నెల్లూరు, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన నాయకులను, కార్యకర్తలను గుర్తిస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. తనను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తల గౌరవం కాపాడతానని అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. 28వ డివిజన్‌కు చెందిన మల్లు మోహన్ రెడ్డి, 29వ డివిజన్‌కు చెందిన సి.హెచ్. సూరి బాబు,కృష్ణ రెడ్డి, 20వ డివిజన్‌కు చెందిన తాళ్లూరు సురేష్, భాస్కర్ రెడ్డి , దిలీప్ రెడ్డి, సజ్జాపురం గ్రామానికి చెందిన గుంజి పోలయ్య, గుంజి శ్రీధర్, కొండ్లపూడి గ్రామానికి చెందిన అల్లూరు దినేష్ రెడ్డి, ఉప్పుటూరు గ్రామానికి చెందిన సుంకర శీనయ్య, మదనపల్లి శివప్రసాద్, వల్లెపు అశోక్ కుమార్, అచ్చి ఉప్పుటూరయ్య, గొల్లకందుకూరు గ్రామానికి చెందిన అశోక్, ప్రసాద్, రహమతుల్లా, జయరామయ్య, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు రూరల్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్‌కుమార్ యాదవ్, నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా టీడీపీ

### నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ భరోసా

నెల్లూరు, చైతన్యరథం: దివ్యాంగులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఎప్పుడు ఏ కార్యక్రమానికి అవసరమైనా కార్యాలయం భవనాన్ని వినియోగించుకోవచ్చన్నారు. నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం బధిరుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రపంచంలో సుమారు 10 కోట్ల మంది బధిరులు సైన్ లాంగ్వేజ్‌ను వినియోగిస్తున్నారని తెలిపారు. బధిరులకు సమాజంలో కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా సైన్ లాంగ్వేజ్ దోహదం చేస్తోందన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్‌ను రూ.3 వేలు నుంచి రూ.6 వేలకు పెంచిందన్నారు. ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో సైన్ లాంగ్వేజ్ తెలిసిన వారిని అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ సైన్ లాంగ్వేజ్ తెలిసిన వారిని అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు నాయుడిని కోరుతామన్నారు. కార్యక్రమంలో మన్నెం పెంచలనాయుడు, హజరత్ నాయుడు, బాబు చౌదరి, జాఫర్ షరీఫ్, బాలకృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.




# గుడిమూల పిఎసిఎస్ అధ్యక్షుడు పద్మరాజు టీడీపీలో చేరిక

రాజోలు, చైతన్యరథం: రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం గుడిమూల పిఎసిఎస్ అధ్యక్షులు, ప్రముఖ డాక్టర్ రుద్రరాజు పద్మరాజు తెలుగుదేశం పార్టీలో చేరారు. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి



అనంతకుమారి ఆదివారం కొత్తపేటలోని తమ నివాసంలో పద్మరాజుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సఖినేటిపల్లి మండల టీడీపీ అధ్యక్షులు ముప్పర్తి నాని, ప్రధాన కార్యదర్శి తాడి సత్యనారాయణ, నియోజకవర్గ టీడీపీ నాయకులు, ఆచంట నియోజకవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకట రామరాజు, టీడీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం నియోజకవర్గం పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ, గుడిమూల గ్రామ టీడీపీ అధ్యక్షులు మేడిద రత్నరాజు, కార్యదర్శి గూడపల్లి రమణ, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్‌బాబు, టీడీపీ నాయకులు రుద్రరాజు రామలింగరాజు (రాజా) తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగం అభివృద్ధికి నూతన పాలసీ

**నవంబర్‌లో విడుదలకు సన్నాహాలు**

**2025 ఏప్రిల్ నుండి అమల్లోకి రానున్న పర్యాటక హిత పాలసీ**

**పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా శుభపరిణామం**

**జనవరిలో విశాఖ ఉత్సవ్, బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తాం**

**మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

విశాఖపట్నం, చైతన్యరథం: రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా నవంబర్‌లో టూరిజం పాలసీ విడుదల చేస్తామని, ఏప్రిల్ 2025 నుండి పాలసీ అమల్లోకి రానుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం విశాఖపట్నంలోని సర్క్యూట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి టూరిజం పాలసీకి సంబంధించి పలు అంశాలు వివరించారు. పర్యాటకులను ఆకర్షించేలా, స్టేక్ హెూల్డర్లకు అనుకూలంగా ఉండేలా పాలసీ రూపకల్పనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వ పథకాలతో పర్యాటకాభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రత్యేక సహకారం అందించేందుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ముందుకు వచ్చారని తెలిపారు. సెప్టెంబర్ 2న బెంగుళూరులో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పర్యాటక మంత్రుల సదస్సులో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. వైజాగ్‌లో జరగాల్సిన సమావేశం భారీ వర్షాలు, వరదల వల్ల బెంగుళూరులో జరిగిందని పేర్కొన్నారు. ఏపీలో పర్యాటక అభివృద్ధికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని తాను వెల్లడించానని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్ ద్వారా టెంపుల్ టూరిజాన్ని, స్వదేశీ దర్శన్ ద్వారా ఎకో, అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి చేయనున్నామని వెల్లడించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా నంద్యాల జిల్లా శ్రీశైలం, బాపట్ల జిల్లా సూర్యలంక, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలుపుతూ అఖండ గోదావరి, నంద్యాల జిల్లా సంగమేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఐకానిక్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. స్వదేశీ దర్శన్ లో భాగంగా విశాఖ సమీపంలోని లంబసింగి, బొర్రా గుహలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టులను పట్టాలెక్కించనున్నామన్నారు.



పర్యాటక రంగానికి పెద్దపీట.. పరిశ్రమ హెూదా

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు పర్యాటక రంగ అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన పర్యాటక శాఖ సమీక్షా సమావేశంలో సైతం రాష్ట్రంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేయాలని సూచించారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పించడం శుభపరిణామమని పేర్కొన్నారు. పర్యాటకులను ఆకర్షించాలన్న ఉద్దేశంతో హాస్పిటాలిటీ, హెూటల్ యాజమాన్యాల కోరిక మేరకు రాత్రి వేళలో 11, 12 గంటల వరకు హెూటళ్ల కార్యకలాపాలు నిర్వహించుకునేలా ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం తెలిపిందన్నారు.

టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేసి, ఆహ్లాదకరమైన వాతావరణంలో రిసార్టులు, ఇతర వసతి సౌకర్యాలు, మౌలిక సదుపాయలు కల్పించి మూడు నాలుగు రోజులు పర్యాటక ప్రాంతంలో పర్యాటకులు ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా టెంపుల్ టూరిజం కోసం వచ్చే యాత్రికులే 90 శాతానికి పైగా ఉంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, అడ్వెంచర్, వెల్ నెస్, అగ్రి టూరిజంలను కలుపుతూ సర్క్యూట్ లను అభివృద్ధి చేసి పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేలా ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. ఈ క్రమంలో తిరుపతి, శ్రీశైలం, బాపట్ల, గోదావరి జిల్లాల్లో, వైజాగ్ తీరంలో సర్క్యూట్ లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. తద్వారా ఆదాయం పెంపుకు కృషి చేస్తామన్నారు.

టూరిజం పాలసీ ద్వారా పర్యాటక ప్రాంతాల్లో సరైన సదుపాయాల కల్పన, ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు రాయితీలు, వారిని ఆకర్షించేలా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ అంతేగాక ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లు పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ ద్వారా పర్యాటకం అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో భోగాపురం సమీపంలోని అన్నవరంలో ఫైవ్ స్టార్ హెూటల్ ఏర్పాటు చేసేందుకు ఒబెరాయ్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా తిరుపతి, రాజమహేంద్రవరం సమీపంలోని పిచ్చుకలంక తదితర 5 ప్రాంతాల్లో ఫైవ్ స్టార్ హెూటళ్ల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

**రూ.500 కోట్లతో ఏపీకి మెగా ప్రాజెక్టు**

రూ.500 కోట్లతో ఏపీలోని అమరావతిలో మెగా ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. దక్షిణ భారతదేశంలోనే నెంబర్ 1 గోల్ఫ్ కోర్స్ ఏపీలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

రెండు రోజుల విశాఖ పర్యటనలో ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో వైజాగ్ ఓపెన్ గోల్ఫ్ టోర్నమెంట్ కు హాజరయ్యానని, ప్రైజ్‌ల ప్రదానం కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు. గతంలోనే చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు వారికి గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు దాదాపు 8 ఎకరాల స్థలం కేటాయించారన్న విషయం గుర్తుచేశారు. ఏపీలోనే కాదు దక్షిణ భారతదేశంలోనే నెంబర్ వన్ గోల్ఫ్ కోర్స్‌గా తీర్చిదిద్దుతామని తెలిపామన్నారు. గోల్ఫ్‌ను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకంగా అభివృద్ధి చెందించాలన్నది తమ ఉద్దేశమని ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో పేర్కొన్నారని గుర్తు చేశారు. అమరావతిలో కూడా గోల్ఫ్ కోర్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. గోల్ఫ్ కోర్సుల విషయంలో ఇండియాలో 5వ స్థానంలో ఉన్నామని తెలిపారు. అదే విధంగా రాజధాని అమరావతిలో రివర్ ఫ్రంట్ పొడవునా పర్యాటక ప్రాజెక్టులు నెలకొల్పేందుకు సీఎం ఆమోదం తెలిపారన్నారు. త్వరలోనే కాన్ క్లేవ్ ఏర్పాటు చేసి పెట్టుబడిదారులను ఆహ్వానిస్తామన్నారు.

గత ప్రభుత్వ అనాలోచిత విధానాలు, అక్రమాల వల్ల పర్యాటక రంగం కుంటుపడిందని విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక మంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ను విమర్శించేందుకు తపన పడ్డారే తప్ప పర్యాటక ప్రాజెక్టులను వృద్ధి చేయాలన్న ఆలోచన చేయలేదన్నారు. యాత్రి నివాస్ ఆగస్ట్ 31 నాటికి ప్రజలకు అందుబాటులోకి రావాలని కానీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నత్తనడకన సాగుతోందన్నారు. ఈ క్రమంలో యాత్రినివాస్ కు మరిన్ని నిధులు సమకూర్చి అభివృద్ధిని వేగవంతం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ విషయమై రేపు విజయవాడలో సమీక్ష నిర్వహించి త్వరగా వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్, అటవీ శాఖ అనుమతులతో ఎంవీ మా షిప్ ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి, అటవీ శాఖతో సమన్వయం చేసుకొని జంగిల్ బెల్ ను వినియోగంలోకి తెస్తామన్నారు. సినిమల ద్వారా రాష్ట్ర పర్యాటకానికి ప్రాచుర్యం తీసుకురావాలని భావిస్తున్నామన్నారు. టూరిజం మీద లఘు చిత్రాల ద్వారా అవగాహన, ఆసక్తి కల్పిస్తామన్నారు. జనవరిలో విశాఖ ఉత్సవ్, బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు చర్యలు చేపడతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

విజయవాడ, చైతన్యరథం: నగరంలోని 63వ డివిజన్ న్యూ రాజీవ్‌నగర్‌లో ఆదివారం ఎస్‌బిఐ కార్డ్, రౌండ్ టేబుల్ ఇండియా వారి సహకారంతో సెంట్రల్ నియోజకవర్గంలోని 1500 మంది వరద బాధితులకు నిత్యావసర సరుకులను సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ కష్ట సమయాల్లో వరద బాధితులకు అండగా నిలుస్తూ వారి ఆకలి తీర్చే విధంగా నిత్యావసరాలు పంపిణీ చేయడం చాలా సంతోషమని అన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి సహాయం చేస్తే ఎంతోమందికి ఆకలి తీర్చవచ్చన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా అందుబాటులో ఒకపక్కన వైద్య బృందాలు, అత్యవసర మందులతో పాటు ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన ఔషధాలను ఏర్పాటు చేసి ఎటువంటి



అంటురోగాలు రాకుండా చూసుకున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని అన్నారు. అతి త్వరలో ప్రజలు మళ్లీ సాధారణ స్థితికి వస్తారని అనునిత్యం ఈ వరదల్లో సైతం ప్రజలతో కలిసి మా తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రాణ నష్టం జరగకుండా చూసుకున్నారని అన్నారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం గ్రౌండ్ ఫ్లోర్లో మునిగిపోయిన వారికి పాతికవేల రూపాయలు, ఫస్ట్ ఫ్లోర్‌లో వారికి పదివేల రూపాయలు, వరదల్లో దెబ్బతిన్న వాహనాలకు మూడు వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యూ రాజీవ్ నగర్‌లో ప్రజలకు బియ్యం , నూనె , కందిపప్పు, పంచదార అన్ని వస్తువులు కూడా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్బా వైకుంఠం, లబ్బా దుర్గా, బత్తుల కొండ, కోలా శ్రీను,పెద్ది, మెహర్, తదితరులు పాల్గొన్నారు.

# అవసరాలకు సరిపడా ఇసుక సరఫరా

**విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడి**

విశాఖపట్నం, చైతన్యరథం: జిల్లాలో అవసరాలకు సరిపడా ఇసుక సరఫరా చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఉచిత ఇసుక విధానంపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, తూర్పుగోదావరి, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని రీచ్‌లకు అనుసంధానం చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో రోజుకు 3 వేల టన్నుల డిమాండ్ ఉండగా, వివిధ జిల్లాల్లో గుర్తించిన ఇసుక రీచ్‌ల ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పూర్తి స్థాయిలో జిల్లా అవసరాలకు మించి అక్టోబర్ 15 నుంచి ఇసుక సరఫరా చేస్తామన్నారు. అక్రమ రవాణా, క్రయ విక్రయాలపై నిఘా ఉంచేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు రిటైల్ కొనుగోలుదారులకు బుక్ చేసుకున్న ఒక్క రోజులోనే ఇసుక సరఫరా చేస్తున్నామన్నారు. నేటి వరకు ఆన్లైన్‌లో 442 టోకెన్‌లు జనరేట్ కాగా 357 డెలివరీలు చేశామన్నారు. బల్క్ బుకింగ్ చేసుకున్న వారికి సాంకేతిక సమస్యలను పరిష్కరించి ఒకటి, రెండు రోజుల్లో ఇసుక అందిస్తామని తెలిపారు. సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి హెల్ప్ డెస్క్, ప్రత్యేక టోల్ ఫ్రీ నెం. 0891 2590100 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ విధానంలో ఇసుక బుకింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. సచివాలయం, ఇతర కార్యాలయాల్లో సిబ్బందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో పోలీస్ కమిషనర్ శంకబ్రత భాగ్చి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ పాల్గొన్నారు.

# రైతులు సబ్సిడీ ఉలవలు సద్వినియోగం చేసుకోవాలి

**అన్నమయ్య జిల్లాకు అదనంగా 6 వేల క్వింటాళ్లు మంజూరు**

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

రాయచోటి, చైతన్యరథం: అన్నమయ్య జిల్లాలో రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఉలవ పంట సాగు చేస్తున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. దీంతో ప్రభుత్వం జిల్లాకు 80 శాతం సబ్సిడీతో 9500 క్వింటాళ్ల ఉలవలు మంజూరు చేసిందన్నారు. ఈ ఉలవలు సరిపోకపోవడంతో రైతుల కోసం మరో 6 వేల క్వింటాళ్ల ఉలవలను అన్నమయ్య జిల్లాకు తెప్పించడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతులందరూ ప్రభుత్వం 80% సబ్సిడీతో అందించే ఉలవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి కోరారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు అధికంగా ఉండడంతో రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీలను అన్నమయ్య జిల్లా రైతులకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.



మహిళల టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా బోణీ కొట్టింది. దాయాదీ పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత్.. 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ముందుగా బౌలింగ్‌లో సత్తా దాటి పాక్‌ను స్వల్ప స్కోర్‌కు పరిమితం చేసిన హర్మన్ సేన.. ఆ తర్వాత పిచ్ తగ్గట్లు బ్యాటింగ్ చేసి విజయాన్నందుకుంది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 105 పరుగులే చేసింది. నిదా దార్(34 బంతుల్లో ఫోర్‌తో 28) టాప్ స్కోరర్లుగా నిలవగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో తెలుగు తేజం అరుందతి రెడ్డి(3/19) మూడు వికెట్లతో సత్తా దాటగా.. రేణుక సింగ్, దీప్తి శర్మ తలో వికెట్ తీసారు. శ్రేయాంక పాటిల్‌కు రెండు వికెట్లు దక్కాయి.

అనంతరం లక్ష్యచేదనకు దిగిన భారత్ 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 108 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన(7) విఫలమైనా.. షెఫాలీ వర్మ(35 బంతుల్లో 3 ఫోర్లతో 32), జెమీమా రోడ్రిగ్స్(28 బంతుల్లో 23), హర్మన్‌ప్రీత్ కౌర్(24 బంతుల్లో ఫోర్‌తో 29) ఆచితూచి ఆడి భారత విజయంలో కీలక పాత్ర పోషించారు.

హర్మన్‌ప్రీత్ కౌర్ గాయంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. రిచా ఘోష్(0) గోల్డెన్ డకౌట్ అయింది. క్రీజులోకి వచ్చిన దీప్తి శర్మ(7 నాటౌట్), సజీవన్ సజన(4 నాటౌట్) ఎలాంటి తప్పిదం చేయకుండా విజయ లాంఛనాన్ని పూర్తి చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో ఫతిమా సనా(2/23) రెండు వికెట్లు తీయగా.. సదియా ఇక్బాల్, ఓమైమా సోహైల్ తలో వికెట్ తీసారు. బౌలింగ్‌లో మూడు వికెట్లతో సత్తా చాటిన తెలుగు తేజం అరుందతి రెడ్డికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.



# బంగ్లాపై తొలి టీ20లో భారత్ విజయం!



బంగ్లాదేశ్‌తో మూడు టీ20ల సిరీస్‌లోనూ టీమిండియా శుభారంభం చేసింది. ఆదివారం గ్వాలియర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. బంగ్లాదేశ్ విధించిన 128 పరుగుల లక్ష్యాన్ని 11.5 ఓవర్లలోనే చేధించింది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా(16 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులతో 39 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 19.5 ఓవర్లలో 127 పరుగులకు కుప్పకూలింది. మెహిదీ హసన్ మీరాజ్(32 బంతుల్లో 3 ఫోర్లతో 35 నాటౌట్), నజ్ముల్ హెస్సేన్ షాంటో(25 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 27) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(3/31), అర్ష్‌దీప్ సింగ్(3/14) మూడేసి వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించగా.. మయాంక్ యాదవ్(1/21), హార్దిక్ పాండ్యా(1/26), వాషింగ్టన్ సుందర్(1/12)తలో వికెట్ తీసారు.

అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 11.5 ఓవర్లలో 3 వికెట్లకు 132 పరుగులు చేసి గెలుపొందింది. సంజూ శాంసన్(19 బంతుల్లో 6 ఫోర్లతో 29), సూర్యకుమార్ యాదవ్(14 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 29) దూకుడుగా ఆడారు. హార్దిక్ పాండ్యాతో కలిసి తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(16 నాటౌట్) అజేయంగా నిలిచాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో మెహిదీ హసన్ మీరాజ్, ముస్తాఫిజుర్ రెహ్మాన్‌లు తలో వికెట్ తీసారు.

భారత ఇన్నింగ్స్‌ను అభిషేక్ శర్మ ధాటిగా ప్రారంభించాడు. భారీ సిక్సర్‌తో పాటు 2 బౌండరీలతో దూకుడు కనబర్చాడు. కానీ దురదృష్టవశాత్తు నాన్‌స్ట్రైకర్‌గా ఉన్న అతను టౌహిద్ హృదయ్ స్టన్నింగ్ త్రోకు రనౌటయ్యాడు. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు.

అతన్ని ముస్తాఫిజుర్ రెహ్మాన్ ఔట్ చేయగా.. సంజూ శాంసన్ క్లాస్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. అతన్ని మెహిదీ హసన్ ఔట్ చేయగా.. నితీష్ కుమార్ రెడ్డితో కలిసి హార్దిక్ పాండ్యా విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. భారీ సిక్సర్‌తో తనదైన శైలిలో మ్యాచ్‌ను ముగించాడు. ఈ గెలుపుతో భారత్ మూడు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 బుధవారం(అక్టోబర్ 9) ఢిల్లీ వేదికగా జరగనుంది.

**- 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 53 పరుగులు**




టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. అమెరికా వేదికగా జరుగుతున్న నేషనల్ క్రికెట్ లీగ్‌లో న్యూయార్క్ లయన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సురేశ్ రైనా.. లాస్ ఏంజెల్స్ వేవ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. లాస్ ఏంజెల్స్ కెప్టెన్, బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్‌ను సురేశ్ రైనా చెడుగుడు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైనా.. భారీ షాట్లు ఆడే సత్తా తనలో ఇంకా ఉందని రైనా చాటి చెప్పాడు.

షకీబ్ అల్ హసన్ బౌలింగ్‌లో సురేశ్ రైనా రెండు భారీ సిక్స్‌లతో పాటు ఒక ఫోర్ కొట్టి 18 పరుగులు పిండుకున్నాడు. సురేశ్ రైనా భారీ షాట్లతో విరుచుకుపడటంతో షకీబ్ అల్ హసన్ మళ్లీ బౌలింగ్ చేయలేదు. ఇక రైనా విధ్వంసకర బ్యాటింగ్‌కు అతని ఫ్యాన్స్, సీఎస్‌కే అభిమానులు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

దూకుడైన బ్యాటింగ్‌తో సురేశ్ రైనా 28 బంతుల్లో 53 పరుగులు చేశాడు. ఇందులో మూడు సిక్స్‌లతో 4 ఫోర్లు ఉన్నాయి. దాంతో లయన్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 126 పరుగులు చేసింది. ఈ టోర్నీ 60 బాల్ ఫార్మాట్‌లో జరుగుతోంది. సురేశ్ రైనాకు అండగా.. శ్రీలంక బ్యాటర్ ఉపుల్ తరంగా(23 బంతుల్లో 40) రాణించాడు.

అనంతరం వేవ్స్ నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్లు 107 పరుగులే చేసి ఓటమిపాలైంది. టీమ్ డేవిడ్ పోరాడినా ఫలితం లేకపోయింది. షకీబ్ అల్ హసన్(13) కూడా విఫలమయ్యాడు.



భారత క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అని వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ క్రిస్ గేల్ అన్నాడు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు కూడా సారథు లుగా టీమిండియాకు గొప్పగానే బాధ్యతలు నిర్వర్తించారని, కానీ ధోనీనే అత్యుత్తమ కెప్టెన్ అని యూనివర్సల్ బాస్ గేల్ తెలిపాడు. ఓ ఇంటర్వ్యూకు హాజరైన గేల్ ఆసక్తికర సమాధానలు చెప్పాడు.

అత్యంత సవాలైన బౌలర్ గురించి గేల్ ఫన్నీ గా సమాధానం ఇచ్చాడు. అలాగే ఐపీఎల్ ఫ్రాంచై జీలకు మెంటార్‌గా బాధ్యతలు నిర్వర్తించడం ఆసక్తిగా ఉందని తెలిపాడు. ఐపీఎల్‌లో తనకు అపారమైన అనుభవం ఉందని, అది యువ ఆటగాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని గేల్ పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో క్రిస్ గేల్ 142 మ్యాచ్‌లు ఆడాడు. 39.72 సగటు, 148.96 సగటుతో 4965 పరుగులు చేశాడు.

"భారత్ తరపున అత్యంత విజయవంతమైన కెప్టెన్ ఎంఎస్ ధోనీ. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి కూడా కెప్టెన్లుగా బాగానే పనిచేశారు. కానీ ధోనీ ఓవరాల్‌గా ట్రెండ్ సెట్ చేశాడు. ఇక అత్యంత సవాలైన బౌలర్ గురించి చెప్పాలంటే.. అతను ఇంకా పుట్టాడా? లేదా బతికే ఉన్నాడా? అని నాకు తెలియదు. నా దృష్టిలో ప్రతి బౌలర్ సవాలే. వికెట్ తీయడానికి ప్రయత్నిస్తుంటారు"

"ప్రతి బౌలర్ ఓ మంచి బంతితో టాప్‌లోకి వెళ్లొచ్చు. అయితే అదే సమయంలో టాప్ క్లాస్ ఫాస్ట్ బౌలర్లు, స్పిన్నర్లను ఎదుర్కోవడం సరదాగా ఉంటుంది. ప్రతి బౌలర్ మంచి సవాలైనవాళ్లే. కానీ ఈ యూనివర్సల్ బాస్ వాళ్ల కంటే మరింత సవాలైనవాడు. ఇక ఐపీఎల్‌లో పాల్గొనడం ఎంతో బాగుంటుంది. నా దగ్గర అపారమైన అనుభవం ఉంది. అంతేగాక ప్రత్యర్థులపై ఆధిపత్యం చెలాయించాను. నా అనుభవాన్ని పంచుకోవటాన్ని నేను ఆస్వాదిస్తాను" అని క్రిస్ గేల్ పేర్కొన్నాడు.



ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు, అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడి క్రిస్ గేల్ పేరిట రికార్డు ఇప్పటికీ కొనసాగుతోంది. 2013లో పుణె వారియర్స్‌పై క్రిస్ గేల్ 175 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. లీగ్‌లో ఓవరాల్‌గా 357 సిక్సర్లు బాదాడు.